**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేది : 3 ఆగష్టు, 2021.**

నదీ జలాల వివాదాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్న సర్వోన్నత న్యాయ స్థానం సూచనను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఆహ్వానిస్తున్నది. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్చలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నది.

కృష్ణా నదీ జలాల వినియోగ విషయంపై ఇటీవల ఉభయ రాష్ట్రాల మధ్య వివాదం నెలకొనడం విచారకరం. అది మరింత పెరిగి పరిష్కారం కోసం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కవలసి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాలు మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని, అనవసరంగా జోక్యానికి మూడోవ పక్షాన్ని ఆహ్వానించవద్దని సోమవారం నాటి విచారణలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ సూచించడం ముదావాహం. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికైనా చర్చల బాట పట్టి సామరస్యంగా జలవివాదాలను పరిష్కరించుకోవాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది. అన్నదమ్ముల వలె మెలగవలసిన తెలుగు ప్రజల మధ్య విభేదాలు పెరగకుండా సంయమనం పాటించాలని కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి